Office Of The Advisor (Communications)
Government Of Andhra Pradesh

# ప్రజాస్పందనతో కొత్త ఉత్సాహం

## ‘జన్మభూమి–మాఊరు’ విజయవంతంపై ముఖ్యమంత్రి చంద్రబాబు

విజయవాడ, జనవరి 5 : జనవరి 2 నుంచి జరుగుతున్న ఐదో విడత ‘జన్మభూమి–మాఊరు’ కార్యక్రమం తీరుతెన్నులు, రేపటి కార్యక్రమం ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం క్యాంప్ ఆఫీసులో సమీక్ష జరిపారు.

**సమీక్ష – ముఖ్యాంశాలు :**

- ‘జన్మభూమి–మాఊరు’కు వస్తున్న ప్రజాస్పందన, ముఖ్యంగా చిన్నారులు ఉత్సాహంగా ముందుకొచ్చి వేదికపై మాట్లాడటం సంతోషం కలిగిస్తోంది.
- ‘జన్మభూమి–మాఊరు’లో వచ్చిన వినతులు–పరిష్కారాలు, ఆస్తుల పంపిణీ, హాజరైన ప్రజల సంఖ్య, చేపట్టిన కార్యక్రమాలు తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయండి.
- ‘జన్మభూమి–మాఊరు’లో తమ సమస్యల పరిష్కారానికి పెద్దఎత్తున ప్రజలు వచ్చేలా ‘గ్రామ సభ’ల నిర్వహణపై అందరికీ ముందస్తు సమాచారం ఇవ్వండి. మండలానికో ఆటోను ఏర్పాటు చేసి ప్రచారం కల్పించండి.
- మౌలికసదుపాయాల్లో గృహనిర్మాణాన్ని కూడా చేర్చాలి.